
కంచికచర్ల నెహ్రూబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్


కీసర హైవే మున్నేరు బ్రిడ్జి సమీపంలో వైఎస్ విగ్రహానికి నాయకుల నివాళి


పెనుగంచిప్రోలు సినిమాహాల్ సెంటర్‌లో..

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల వ్యాప్తంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అన్నదానాలు, సేవా కార్యక్రామలు నిర్వహించారు. వైఎస్సార్ అడుగుజాడల్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.


నందిగామ పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, న్యాయవాదులు

కంచికచర్ల: అనేక సంక్షేమ పథకాలు చేసి దివంగత మహానేత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండె చప్పుడుగా నిలిచారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ముందుగా నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి మన మధ్య లేకపోవటంతో ప్రతి పేదవాడికి తీరనిలోటని అన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్సీ అన్నారు. తండ్రి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకు వస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'అమ్మఒడి' పథకంతో పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. అనంతరం 2 వేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు ప్రశాంతి, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు వేమా సురేష్‌బాబు, బండి మల్లిఖార్జునరావు, జిల్లా బీసీసెల్ అధ్యక్ష్యుడు మార్త శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, కాలవ పెదబాబు, కాలవ వాసుదేవరావు, మంగలపూడి కోటిబాబు, మంగలపూడి సన్నీ, చింతా రవీంద్రనాథ్, దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాసరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు అమర్లపూడి యోహాన్, గుగులోతు శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల గ్రామాల్లో...

మండలంలోని గొట్టుముక్కల, మోగులూరు, పరిటాల, గండేపల్లి, కీసర, మోగులూరు, కొత్తపేట, చెవిటికల్లు, బత్తినపాడు, పెండ్యాల, వేములపల్లి, తదితర గ్రామాల్లో మంగళవారం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పార్టీ నాయకులు, అభిమానులు జరుపుకున్నారు. గొట్టుముక్కలలో మాజీ ఎంపీటీసీసభ్యుడు గుదే అక్కారావు, గుదే సాంబశివరావు, ఆధ్వర్యంలో వెయ్యిమందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో తంగెళ్లమూడి రామారావు, మంగలపూడి కోటిబా సన్నీ పాల్గొన్నారు. మోగులూరులో, వైఎస్ ఎంపీపీ బండి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. కీసరలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు పాపట్ల సీత, పాపట్ల స్వామి, గండేపల్లిలో సర్పంచి బి.రవికుమార్, ఎం.శ్రీనివాసరెడ్డి, బి. సుబ్బారావు, చెవిటికల్లులో సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బుడ్డి సత్యనారాయణ, వెలగలేటి వాసు, వెలగలేటి బాబు, మంగిశెట్టి పుల్లారావు పాల్గొన్నారు. కొత్తపేటలో ప్రత్తిపాటి సునీత, ముప్పాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనసెరిగిన పాలకుడు..

పెనుగంచిప్రోలు: ప్రజల మనసెరిగిన పాలకుడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. పెనుగంచిప్రోలులో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్, నియోజకవర్గ, మండల నాయకులు కోయ బాబి, బొడ్డు రవి, మెండెం రామారావు, గుడేటి పెద్దోడు, జక్కులూరి దేవదాసు, దేరంగుల శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సోమయ్య, మల్లెబోయిన సైదులు, షేక్ నూర్‌బాబు, గోవర్ధన్, చుంచు బెనర్జీ, బొజ్జా సాయి, చింతమాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనిగండ్లపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, సర్పంచ్ బి. జ్యోతి బ్రహ్మం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాల సాధనలో భాగస్వాములవుదాం

నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట అర్బన్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి ఆశయ సాధనలో భాగస్వాములం అవుదామని వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వైఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాలను పట్టణంలో మంగళవారం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ముందుగా విలియంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిస్టియన్‌పేట, కన్యాకుమారి షాపు సెంటర్, కోదాడ రోడ్ యాక్సిస్ ఏటీఎం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, బైపాస్ రోడ్ వైఎస్ సర్కిల్, ధనంబోడు కాలనీ, తొర్రగుంటపాలెంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలు ఆయా సెంటర్ల పార్టీ నేతలతో కలిసి పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితర నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు వారసుడుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మనందరి ఆశీస్సులు అందిద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, పట్టణ, గ్రామ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.


కొళ్లకూళ్ల ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు


పెనుగంచిప్రోలులో రోగులకు పండ్ల పంపిణీ


బూదవాడలో దుప్పట్లు పంపిణీ చేసిన నాయకులు


వత్సవాయి గాంధీ సెంటర్‌లో..


జయంతి గ్రామంలో అన్నదాన కార్యక్రమం

వైఎస్సార్ సేవలు మరువలేనివి..

జగ్గయ్యపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చిల్లకల్లులోని ఎస్సీ కాలనీ వద్ద విగ్రహానికి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సంపత విజిత, శివరాత్రి పృధ్వీ, నాగబాబు, దొంగల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. బూదవాడలోని మహానేత విగ్రహానికి మండల కన్వీనర్ బూడిద నరసింహారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పార్టీ నాయకుడు శుక్యా గోపి వితరణతో అందజేసిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు. ముక్త్యాలలో గ్రామ పార్టీ కన్వీనర్ మొండెం లింగేశ్వరరావు, గుండబోయినపాలెం అంగడాల సత్యనారాయణ, గూడపాటి శేషయ్యల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. వేదాద్రిలో జిల్లా కార్యదర్శి చల్లా వైకుంఠరావు, పలు గ్రామాలలో మహానేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వత్సవాయి: పేదవాడి గుండెచప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరారవు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. వత్సవాయిలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, దబ్బాకుపల్లిలో, సర్పంచ్ కొట్టె నగేష్, మంగొల్లులో బొల్లం కిరణ్, ఉపసర్పంచ్ మెట్ల వెంకటేశ్వర్లు, బొల్లం హనుమంతరావు, పెంట్యాలవారి గూడెంలో సర్పంచ్ వడ్డే పరమయ్య, పోలంపల్లిలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కాటేపల్లి రవి, వేములనర్వలో చిరుమామిళ్ల హనుమంతరావు, కన్నెవీడులో చావా దుర్గారాణి, మక్కపేటలో కనగాల రమేష్, మామిళ్లపల్లి మురళీకృష్ణ, వీరమాచినేని సతీష్, కొండబోలు బ్రహ్మం, భీమవరంలో చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, లింగాలలో కనకచందరరావు, అంబోజీ జీవతర్నం, శింగవరంలో సర్పంచ్ పొన్నపూల ప్రశాంతి వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రూప్లానాయక్, యేశపోగు శ్రీనివాస్, మిట్టకోలు నరేష్, కుక్కల శ్రీధర్, రాయల పుల్లయ్య, కొలుసు రాంబాబు, చింతల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయతకు..చిరునామా వైఎస్సార్
మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: సంక్షేమం, అభివృద్ధి, విలువలు, విశ్వసనీయత అనే మాటలు వినబడిన ప్రతిసారీ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గుర్తుకు వస్తారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. దివంగత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ సెంటరులో మహానేత మొబైల్ విగ్రహానికి మంగళవారం వారు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను రూపొందించటమే కాకుండా అర్హులందరికీ అందేలా సమర్థవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని తెలిపారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయలేక ఆపసోపాలు పడుతుందని మండిపడ్డారు. అనంతరం గాంధీ సెంటరులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, కంచికచర్ల ఎంపీపీ మలక్ బషీర్, పట్టణ, మండల కన్వీనర్‌లు మహ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, వేమా సురేష్‌బాబు, బండి మల్లికార్జునరావు, ఆవుల రమేష్‌బాబు, కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, ఈశ్వరప్రగడ రంగారావు, కన్నెకంటి జీవరత్నం, షేక్ యాకుబ్ అలీ, ఓర్సు జ్వాలా, కరి రవీంద్ర, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఆరవ వార్డు, ముక్కపాటి నగర్‌లోని మహానేత విగ్రహాలకు అరుణకుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

జయంతి గ్రామంలో అన్నదానం

వీరులపాడు: మండలంలోని పెద్దాపురం, అల్లూరు గ్రామాలలోని మహానేత విగ్రహాలకు మంగళవారం శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్‌లు ఆవుల ప్రసాద్, కోటేరు సత్యనారాయణ రెడ్డి, కోటేరు సూర్యనారాయణ రెడ్డి, బందెల రాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జుజ్జూరులోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రమావత్ కోటి, నాగేల్‌మీరా, పూలా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జయంతి గ్రామంలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, జంగా కోటిరెడ్డి, సుబ్బమ్మ, శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. పొన్నవరంలో సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, జగాన్నధపురంలో సర్పంచ్ బండి విజయ్‌పాల్‌రెడ్డి, గూడెంమాధవరంలో సర్పంచ్ బండి సునీత, కొణతాలపల్లిలో సర్పంచ్ నంద్రు సౌజన్య, వెల్లంకిలో వేమిరెడ్డి కోటేశ్వరీ, బోడవాడలో శీలం సంధ్య, చట్టన్నవరంలో చలమాల దుర్గయ్య, చౌటపల్లిలో కోట సంగయ్య, చెన్నారావుపాలెంలో పత్తిపాటి మల్లికార్జునరావు, దొడ్డదేవరపాడులో రామకృష్ణ, విఅన్నవరంలో జమ్ముల వరబాబు, జమ్ముల శేషగిరిరావు, పల్లంపల్లిలో నువ్వుల విశ్వనాథం, నరసింహారావుపాలెంలో పచ్చాల కోటేశ్వరరావు, నందలూరులో సురేష్, జూపూడి బాబుల ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు.

మహానేత వైఎస్సార్ విగ్రహావిష్కరణ

పాల్గొన్న దేవినేని అవినాష్




కొళ్లికూళ్ల(పెనుగంచిప్రోలు): మండలంలోని కొళ్లికూళ్ల గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, పార్టీ అధికార ప్రతినిధి యనమల నాగార్జునయాదవ్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అవినాష్‌తో పాటు జగన్మోహనరావు, నాగార్జున యాదవ్, నాగేశ్వరరావు మాట్లాడారు. వైఎస్సార్ మరణిస్తే ఊరు ఊరునా ఏనాయకుడికి లేని విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రజలు అభిమానాన్ని చాటారన్నారు. సర్పంచ్ జొన్నలగడ్డ కిషోర్, వేల్పుల రవి కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానేత వర్ధంతిలో పోలీసుల అత్యుత్సాహం


సీఐతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్ మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన షామియానా, కుర్చీలు, బల్లలను అనుమతి లేదంటూ సీఐ వైవీఎల్ నాయుడు అక్రమంగా తొలగించారు. అన్నదానం కోసం తీసుకువచ్చిన ఆహారం, తాగునీటి క్యాన్‌లను సైతం తొలగించేయత్నం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పోలీసులతో మాట్లాడేందుకు వచ్చినప్పటికీ కార్యక్రమం నిర్వహించేందుకు అనుమతులు లేవని వాగ్వాదానికి దిగారు. దీంతో పక్కనే ఉన్న గాంధీ విగ్రహం దిమ్మెపై మహానేత మొబైల్ విగ్రహాన్ని ఉంచి జగన్‌మోహనరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాదులపై సైతం సీఐ వాగ్వాదానికి దిగటమే కాకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించటంపై పలువురు న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనుమతులు లేవంటున్నారని పక్కనే నిర్వహిస్తున్న కూటమి పార్టీల కార్యక్రమాలకు అనుమతులున్నాయా అని న్యాయవాదులు ప్రశ్నించారు.

అన్నదానాన్ని అడ్డుకోవటం బాధాకరం..
ఎమ్మెల్సీ అరుణకుమార్



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పోలీసులు అడ్డుకోవటమే కాకుండా ముఖ్యంగా నందిగామ సీఐ టీడీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ సెంటరులో మహానేతకు నివాళులర్పించిన అనంతరం మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధానాలను నందిగామలో అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ ప్రధాన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తుంటే టీడీపీ నేతల ప్రోద్బలంతో పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ టెంట్లు పీకి, వాటర్ క్యాన్‌లు, భోజనం బల్లలను తన్నుకుంటూ తొలగిస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాజరికంలో ఉన్నామో అర్థం కావటం లేదన్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తే న్యాయస్థానాల్లో నిలబెడతామని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నందిగామ గాంధీ సెంటరులో అప్పటి ప్రతిపక్ష నేతలు వర్ధంతులు, జయంతులు చేయలేదా అని ప్రశ్నించారు. న్యాయవాది కన్నెకంటి జీవరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మహ్మద్ మస్తాన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాలలో వైఎస్ చెరగని ముద్ర



నందిగామ రూరల్: మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని అంబారుపేట, ఐతవరం గ్రామాలలోని మహానేత విగ్రహాలు, చిత్ర పటాలకు మంగళవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ సేవలను స్మరించారు. మండలంలోని పెద్దవరం, పల్లగిరి, కమ్మవారిపాలెం, కేతవీరునిపాడు, కంచల, రాఘవాపురం, లింగాలపాడు, చందాపురం, తదితర గ్రామాలలో వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివనాగేశ్వరరావు, సర్పంచ్‌లు ఐలపోగు రమ, నాయుడు ఉదయలక్ష్మి, పెసరమల్లి సురేష్, చాగంటి రవికిరణ్ రెడ్డి, నాయకులు బొల్లినేని శ్రీనివాసరావు, మద్దుకూరి సాయిబాబు, స్టాలిన్, నెలకుదిటి మహేష్, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధించిన తహసీల్దార్




పెనుగంచిప్రోలు: గ్రామంలోని పెట్రోల్ బంక్, ఎరువుల దుకాణాలతో పాటు కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం తహసీల్దార్ ఎ.శాంతి లక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హైస్కూల్‌లో విద్యార్థులను లెక్కలకు సంబంధించి పలు ప్రశ్నలు అడగటమే కాకుండా ఆమే స్వయంగా టీచర్‌గా మారి విద్యార్థులు బోధనలో మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎరువుల విషయంలో దుకాణదారులు ఎమ్మార్పీ ధరలకు విక్రయించటంతో పాటు కృత్రిమ కొరత లేకుండా చూడాలని హెచ్చరించారు. ఆర్ఐ హలీమ్, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరునికి వైఎస్సార్ సీపీ నేతల పూజలు



వెంగనాయకునిపాలెం (పెనుగంచిప్రోలు): గ్రామంలో ఏర్పాటు చేసిన చవితి పందిరిలో గణనాథుని మంగళవారం వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయనతో పాటు నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, గ్రామ నాయకులు ఆరుద్ర నాగేశ్వరరావు, భూమన సత్యనారాయణ, సుబ్బాయిగూడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక కాకానినగర్‌లో కాకానినగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథునికి మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, కొమ్మవరపు భానుప్రసాద్, ఆవాల భవానీప్రసాద్ తదితరులు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఉక్కు కళావేదిక ప్రాంగణంలో టీం చేగువీరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గరుడ పక్షిపై పాము, ఏనుగు, మూషికంతో కూడిన 15 అడుగుల ఎత్తు విగ్రహం పలువురిని ఆకట్టుకుంటుంది.

ఆకట్టుకున్న మహిళల కోలాట ప్రదర్శన



జగ్గయ్యపేట: మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలలో ఏడవ రోజు మంగళవారం గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. వేదాద్రి, చిల్లకల్లు, గండ్రాయి, అనుమంచిపల్లి గ్రామాలలోని మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలతో పాటు గరికపూజ చేశారు. మహిళలు కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బ్రాహ్మణ బజారు, పాతగడ్డ వద్దనున్న మండపాలలో మహిళలు కోలాటాలు నిర్వహించారు.